క్లుప్తంగా

రుయా ఉద్యోగిపై వేటు

తిరుపతి తుడా: ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన తిరుపతి రుయా ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ ఉమామహేశ్వరరావుపై ఎన్నికల అధికారుల ఆదేశాలతో వేటు పడింది. గత నెల 20వ తేదీన తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు ఉమామహేశ్వరరావు కొంతమందితో కలిసి మద్దతు ప్రకటించారు. దీనిపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నామమాత్రంగా స్పందించింది. డిప్యుటేషన్ విధానంలో పనిచేస్తున్న ఆయన్ను ఈ నెల 5న మదర్ ప్లేస్ కడప ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్లక్ష్యంపై ఈ నెల 6వ తేదీన 'డిప్యుటేషన్ రద్దుతో సరిపెట్టేశారు' అన్న శీర్షికతో సాక్షి దిన పత్రికలో కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. చర్యలు తీసుకోవాలని తిరుపతి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితిసింగ్ విజయవాడలోని డీఎంఈకి సిఫారసు చేశారు. దీంతో ఆయన్ను విధుల నుంచి తొలగిస్తూ మరొకసారి డీఎంఈ ఉత్తర్వులు జారీ చేసింది.

15 మందికి జరిమానా

తిరుపతి లీగల్: మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడుపుతున్న 15 మందికి రూ.1.5 లక్షలు జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు.

సంక్షేమం, అభివృద్ధే జగనన్న అజెండా

- చంద్రబాబు పొత్తులు, ఎత్తులు చిత్తులే
- తిరుపతిలో అభినయ్‌ని ఆశీర్వదించండి
- 24, 25, 45 వార్డుల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన


తిరుపతి 25వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, వార్డు నాయకులు నరిసింహాచారి, సునీల్‌చక్రవర్తి

తిరుపతి మంగళం : సంక్షేమం, అభివృద్ధే జగనన్న అజెండా అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఈ ఐదేళ్ల పాలనలో ఆయన అందించిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సోపానాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి నగరంలోని 24, 25, 45 డివిజన్లలో సోమవారం కార్పొరేటర్లు నరిసింహాచ్చారి, డాక్టర్ అనీష్‌రాయల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కరుణాకర రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ ముద్ర నారాయణ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల ప్రజలు వారికి అపూర్వ స్వాగతం పలికారు. హారతులు పట్టి, పూల వర్షం కురిపించి ఆత్మీయతను పంచారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి జగనన్న రుణం తీర్చుకుంటామని ప్రతినబూనారు. అనంతరం భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ గత 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు ఏ చిన్నపాటి మేలు చేయలేదు కాబట్టే ఎన్నికల్లో ఒక్కడిగా వచ్చి పోటీ చేసే దమ్ములేక జనసేన, బీజేపీలతో పొత్తులు పెట్టుకున్న ప్రజాద్రోహి చంద్రబాబు అన్నారు. ఎన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకున్నా, ఎన్ని ఎత్తులు వేసినా చివరకు అయ్యేది చిత్తేనన్నారు. జగనన్న అందించిన సుపరిపాలనతో ప్రతి పేదవాడి జీవితాన్ని మార్చేశాయన్నారు. ఒక్క తిరుపతిలోనే రూ.1,700 కోట్లతో అభివృద్ధి చేయగలిగామంటే అది కేవలం జగనన్న సహకారం వల్లేనన్నారు. చిన్న వయసులో పెద్ద ఆలోచనలు చేసి తిరుపతిని ఎంతో అభివృద్ధి చేసిన అభినయ్‌ని నగర ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అభినయ్‌ని గెలిపిస్తే తిరుపతిని మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తాడని చెప్పారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలంబాలాజీ, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, దుద్దేల బాబు, దేవదానం, కంకనాల రమేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నైనారు మధుబాల, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, తిరుపతి మునిరామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, దూదికుమారి, వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణాశాఖ సభ్యులు ఎం.సునీల్‌చక్రవర్తి, పార్టీ నాయకులు అచ్చుల, సోమశేఖర్, ఎం.సిద్దయ్య, తాల్లూరి ప్రసాద్, కడపగుంట అమరనాథ్‌రెడ్డి, ఎన్‌వీ.సురేష్‌రాయల్, పెరుగుబాబ రాయాదవ్, ఆర్‌వి మగి మొదిలియార్, మహ్మద్‌రఫీ, శ్రీనివాసులురెడ్డి, గీతాయాదవ్, శారద, విజయరాయల్, విజయలక్ష్మి, శాంతారెడ్డి, పుణీత, పుష్పలత పాల్గొన్నారు.

సమాజహితం.. అల్లా సిద్ధాంతం


హాజరైన ముస్లింలు(ఇన్‌సెట్) వడ్డిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

- ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: సమాజంలోని ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలని, తోటి వారిపట్ల ప్రేమ, దయ, కరుణ చూపాలన్నది అల్లాహ్ బోధించిన సిద్ధాంతమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. రేణిగుంట పెద్ద మసీదు ఆవరణలో సోమవారం రాత్రి ముస్లిం నేతలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంతో కలిసి హాజరయ్యారు. అలాగే ఎమ్మెల్యే సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి, కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి, కుమారుడు బియ్యపు ఆకర్ష్‌రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. తొలుత మసీదులో ముస్లింలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలను ఆప్యాయంగా పలకరిస్తూ ఆలింగనం చేసుకుని ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ముస్లింలకు ఏ కష్టం వచ్చినా ముందుంటానన్నారు. అనంతరం ఇఫ్తార్ విందును ఆయన ప్రారంభించారు. ఈ విందు కార్యక్రమంలో సుమారు 10వేల మంది పాల్గొన్నారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, మండల పార్టీ అధ్యక్షుడు గంగారి రమేష్, వైస్ ఎంపీపీ సుజాత, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు రసూల్, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, కో-ఆప్షన్ సభ్యుడు హసన్, రఫీ, ఇరానీ ఖాదర్, షబ్బీర్, మహబూబ్ బాషా, రహీం, రహంతుల్లా, రిజ్వాన్, రిహాన్, సికిందర్, షాజహాన్, అక్బర్ పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ సీపీ ఎన్నికల ప్రచారంలో విదేశీయుల సందడి



45వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో చిందులు వేస్తున్న పోలండ్ దేశపు జంట, తిరుపతి 45వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అభివాదం

- జగనన్న పాటలకు చిందులేసిన పోలండ్ దేశపు జంట

తిరుపతి మంగళం: టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ సోమవారం కార్పొరేటర్ డాక్టర్ అనీష్‌రాయల్ ఆధ్వర్యంలో తిరుపతి 45వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ క్రమంలో తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చి ఆ మార్గంలో వెళుతున్న పోలండ్ దేశానికి చెందిన జంట దారియస్, పౌలినా వైఎస్‌ఆర్ సీపీ కండువాలు వేసుకుని, టోపీలు ధరించి సందడి చేశా. జగనన్న పాటలకు ముగ్దులై ఆ జంట చిందులేసింది. ఆ వార్డులోని ప్రజలు, అటు మార్గంలో వెళుతున్న వాహనదారులు వారి చిందులకు ఆకర్షితులయ్యారు. అనంతరం వారితో కలసి సెల్ఫీలు దిగారు.

సమర్థవంతంగా సార్వత్రిక ఎన్నికలు


మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించనున్నట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఆయన సోమవారం ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పనిచేస్తున్నామని వివరించారు. ఏప్రిల్ 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండివారు ఈ నెల 14వ తేదీలోపు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి విధులను కూడా సచివాలయ పరిధిలోని వలంటీర్లకు అప్పజెప్పలేదన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన 18 మంది వలంటీర్లను, ఒక రేషన్ డీలర్‌ను, ప్రభుత్వ ఉద్యోగులు ఐదుగురిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు సీజర్ కేసులు 203 నమోదైనట్టు తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా జిల్లాలో 510 కేసులు నమోదుకాగా అందులో 390 పరిష్కరించామన్నారు.

జిల్లా ఎన్నికల సమాచారం

ఎన్నికల నోటిఫికేషన్	-	ఏప్రిల్ 18
నామినేషన్ల స్వీకరణ	-	18 నుంచే ప్రారంభం
నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ	-	25
నామినేషన్ల పరిశీలన	-	26
నామినేషన్ల ఉపసంహరణ	-	29
పోలింగ్	-	మే 13
కౌంటింగ్	-	జూన్ 4

జిల్లా సమాచారం

అసెంబ్లీ నియోజకవర్గాలు	-	7
పార్లమెంటరీ నియోజకవర్గాలు	-	1
ఓటర్ల సంఖ్య ఏప్రిల్7 నాటికి	-	18,03,211

వచ్చే నెలలో ఫెసిలిటేషన్ సెంటర్

తిరుపతి అర్బన్: ఎన్నికల విధులు కేటాయించబడిన పోలింగ్ సిబ్బంది వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్‌ను మే మొదటి వారంలో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా నోడల్ అధికారులు రానున్న వారంలో చేపడుతున్న కార్యాచరణపై కలెక్టర్ జేసీ ధ్యానచంద్రతో కలసి సమీక్షించారు. మంగళవారం నుంచి మూడు రోజులు ప్రత్యేక డ్రైవ్ చేసి గ్రామ వార్డు పరిధిలో పోస్టర్లు, స్టిక్కర్లు, హోర్డింగులు ఇంకా ఏమైనా ఉంటే వాటిని గుర్తించి తొలగించాలని ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ జేఈఓగా ఎం.గౌతమి



తిరుపతి(అలిపిరి): టీటీడీ జేఈఓగా ఎం.గౌతమిని నియమిస్తూ సోమవారం ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎం.గౌతమి అనంతపురం జిల్లా కలెక్టర్‌గా పని చేస్తూ ఎన్నికల నేపథ్యంలో జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం టీటీడీలో ఇది వరకు జేఈఓగా పనిచేసి బదిలీ అయిన సదా భార్గవి(విద్య-ఆరోగ్యం) స్థానంలో గౌతమి బాధ్యతలు చేపట్టనున్నారు.

15 నుంచి 23 వరకు వస్త్రాల ఈ-వేలం

తిరుపతి అలిపిరి: తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను ఏప్రిల్ 15 నుంచి 23వ తేదీ వరకు ఈ-వేలం వేయనున్నారు. కొత్తవి, ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు 335 (23,541 నుండి 23,552) లాట్లు ఉన్నాయి. ఇందులో ఆర్ట్ సిల్క్ ధోతీలు, ఉత్తరీయాలు, టర్కీ టవళ్లు, లుంగీలు, దుపట్టాలు, శాలువాలు, బెడ్ షీట్లు, నాప్ క్విన్స్, హ్యాండ్ కర్చీఫ్‌లు, పంజాబీ డ్రెస్ మెటీరియల్స్, జంకాళాలు, కార్పెట్లు ఉన్నాయి. వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయంలో కానీ, 0877-2264429లో కానీ, టీటీడీ వెబ్‌సైట్ www.tirumala.org / www.konugolu.ap.govt.in లో సంప్రదించాలని అధికారులు తెలిపారు.

ఉగాది సంచిక ఆవిష్కరణ

తిరుపతి కల్చరల్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతకు అక్షరరూపం ఇస్తున్న బాలల నేస్తం మాస పత్రిక ఏప్రిల్ ఉగాది సంచికను సోమవారం ఆవిష్కరించారు. జిల్లా డీఈఓ డాక్టర్ వి.శేఖర్ తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు


తిరుపతి : కాంగ్రెస్ పార్టీ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి


గూడూరు : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, విజయమోహన్‌రెడ్డి

ఏర్పేడు: జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు పెరుగుతోంది. ఇందులో భాగంగా ఏర్పేడు మండలం, మడిబాక పంచాయతీ , రాజులకండ్రిగలో శనివారం వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 15 మంది నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఇందులో సోమశేఖర్ నాయుడు, శంకర్ రాజుతో పాటు మరో 15 మంది నాయకులు, కార్యకర్తలకు శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ చంగల్ రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు మణి రాజు, సురేష్, ఎర్రమ రాజు, సుబ్బ రాజు, చెంగమునిరాజు పాల్గొన్నారు.

గూడూరులో 150 మంది చేరిక

గూడూరురూరల్: పట్టణానికి చెందిన షేక్‌సలీం ఆధ్వర్యంలో 29, 30 వార్డులకు చెందిన 150 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సనత్‌నగర్‌లోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాయన్నారు. సంక్షేమ పాలనచూసి వైఎస్సార్‌సీపీ వైపు ప్రజలు ఆకర్షితులవుతున్నట్టు వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ గూడూరు నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ చేవూరు విజయమోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణప్రసాద్‌రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పూర్ణచంద్ర, జలీల్ పాల్గొన్నారు.

తిరుపతిలో 50 మంది చేరిక

తిరుపతి మంగళం : నగరంలోని 38వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లతారెడ్డి, సునీల్‌తోపాటు మరో 50 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కే.ఇమామ్, కార్పొరేటర్ నరేంద్ర ఆధ్వర్యంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు వారికి తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తిరుపతి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భూమన అభినయ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ప్రతినబూనారు. గతంలో తాము టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో పనిచేశామని, అయితే అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధి మరో 30 ఏళ్లు అయినా ఆయా పార్టీలకు సాధ్యం కాదని చెప్పారు. పార్టీలు ముఖ్యం కాదని, అభివృద్ధి చేసే వారి పక్షాన ఉంటే విలువ, గౌరవం ఉంటుందన్నారు.


శ్రీకాళహస్తి : కండువాలు వేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

అభివృద్ధికి గంగిరెడ్డిపల్లి జై!

- 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తిరుపతి రూరల్: రామచంద్రాపురం మండలం, గంగిరెడ్డిపల్లి పంచాయతీ ప్రజలు అభివృద్ధికి జై కొట్టారు. 90 శాతం ప్రజలు వైఎస్సార్సీపీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరాయి. కండువాలు కప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తమ పంచాయతీ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. పంచాయతీ పరిధిలోని పద్మవల్లిపురం నుంచి రూ.70 లక్షలతో పెమ్మిరెడ్డి ఇళ్ల వరకు 1.5 కి.మీ మేర తారు రోడ్డు, కల్వర్టులు నిర్మించారని తెలిపారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, శుద్ధినీటి కోసం రూ.8 లక్షలతో వాటర్ ప్లాంట్, రూ.లక్షతో రచ్చ బండ నిర్మాణం చేశారన్నారు. ఇవి కాకుండా సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా ఆర్థిక భరోసా కల్పించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంని చేసుకుంటామని, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తరహాలో సేవా గుణం కలిగిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని తప్పకుండా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో.. కువైట్ సుబ్బయ్య, గంటాల రఘు, ఆంజనేయులు, దేవేంద్రయ్య, ఈశ్వరయ్య, కిరణ్, వెంకటాద్రి, కోదండ, నాగరాజు, జానీ, వెంకటసుబ్బయ్య, విజ్ఞయ్య, భాను, వెంకట ముని, బాలయ్య, ఉదయ్ కుమార్, భూపాల్ యాదవ్, మురళి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, ఎంపీటీసీ మునీంద్ర యాదవ్, సర్పంచ్ భారతి, నాయకులు పాల్గొన్నారు.


తిరుపతి రూరల్: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

క్లుప్తంగా

డీఈఓకు ఆపస్ సన్మానం



డీఈఓను సత్కరిస్తున్న ఆపస్ నాయకులు

తిరుపతి ఎడ్యుకేషన్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు, మూల్యాంకన విధులను విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) డాక్టర్ వి.శేఖర్‌ను సోమవారం ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) నాయకులు సన్మానించారు. ఆపస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ఈ ఏడాది పది పబ్లిక్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించడంలో, మూల్యాంకనంలో ఉపాధ్యాయులకు సరైన వసతి సౌకర్యాలు కల్పించారని తెలిపారు. డీఈఓకు సహకరించిన పరీక్షల విభాగం అధికార యంత్రాంగానికి, సిబ్బందికి అభినందలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గురుస్వామిరెడ్డి, జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి వంశీరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబిరెడ్డి, జిల్లా సహాధ్యక్షుడు డాక్టర్ దేవరాజులు, నాయకులు దాము, శ్రీరాములు, మోహన్‌నాయుడు, తులసీరామ్, లత, సౌజన్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో హక్కులు సాధించుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న వైవీ రమణయ్య

తిరుపతి కల్చరల్: ముదిరాజ్‌లందరూ ఐక్యతతో సాగుతూ సమష్టి కృషితో హక్కులు సాధించుకుందామని ముదిరాజ్ సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షుడు వైవీ రమణయ్య పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ముదిరాజ్ సామాజిక వర్గం అన్ని రంగాలలో వెనుకబడి అభివృద్ధికి నోచుకోలేకపోయిందని తెలిపారు. అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో తమకు స్థలం కేటాయించి ముదిరాజ్ భవన సదుపాయాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. నామినేటెడ్ పదవులలో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించి వారి రాజకీయ ఎదుగుదలకు కృషి చేయాలని కోరారు. ముదిరాజ్ సంఘ నేతలు జి.గోవిందస్వామి, ఆకుల గురుమూర్తి, ఆర్.సుబ్రమణ్యం, జి.రాజా, కె.ఈశ్వర్ పాల్గొన్నారు.

శంకరంబాడికి ఘన నివాళి



శంకరంబాడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న రంగస్థలి ప్రతినిధులు, కళాకారులు

తిరుపతి కల్చరల్: మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయాన్ని రచించి, తెలుగు జాతి గొప్పతనాన్ని చాటిన గొప్ప సాహితీ వేత్త శంకరంబాడి సుందరాచార్యులకు రాయలసీమ రంగస్థలి ఘనంగా నివాళులర్పించింది. ఆయన 47వ వర్ధంతి సందర్భంగా సోమవారం లక్ష్మీపురం సర్కిల్లోని శంకరంబాడి విగ్రహానికి రాయలసీమ రంగస్థలి కళాకారులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్‌రెడ్డి, కార్యదర్శి కేఎన్ రాజా, కళాకారులు పొన్నాల జేజిరెడ్డి, కన్నప్పగారి కేశవులరెడ్డి, తిరుపాలాచారి, ధనుంజయరెడ్డిర కస్పా పద్మనాభం, శాంబోల హరినాథ్ పాల్గొన్నారు.

ఎండల్లో జాగ్రత్తలు తీసుకోండి



ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న కమిషనర్ అదితి సింగ్, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి

తిరుపతి తుడా: రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. ఎండ తీవ్రత పెరుగుతుండడంతో పారిశుధ్య కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్‌రెడ్డి లతో కలిసి కమిషనర్ అదితి సింగ్ పారిశుధ్య కార్మికులకు ఓఆర్ఎస్ డ్రింక్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య కార్మికుల విధుల్లోనూ మార్పులు చేశామని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 5.30 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి మాస్టర్ పాయింట్‌లో పారిశుధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి, సూపరింటెండెంట్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

కళలకు ప్రాణం పోస్తున్న భూమన

తిరుపతి మంగళం: అంతరించిపోతున్న కళలకు ప్రాణం పోస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అని నాటక, చిత్ర కళాపోషకుడు కొత్తపల్లి మునిరత్నం తెలిపారు. తిరుపతి 45వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని కళాకారుడు కొత్తపల్లి మునిరత్నం కలిశారు. ఆయన కరుణాకరరెడ్డికి దుశ్శాలువా కప్పి సత్కరించారు. కళాకారులపై ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చూపుతున్న అభిమానం, ఆప్యాయతను ఎప్పటికి మరిచిపోలేమన్నారు. తిరుమల శ్రీవారికి విశేష సేవలందించిన ఎందరో మహానుభావుల పేర్లను గుర్తు చేసుకునేలా తిరుపతి నగరంలో భూమన అభినయ్‌రెడ్డి నిర్మించిన మాస్టర్‌ప్లాన్ రోడ్లకు పెట్టడం వారి ఔన్నత్యానికి నిదర్శనమన్నారు. భూమన కుటుంబానికి కళాకారులంతా మద్దతుగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, కార్పొరేటర్ డాక్టర్ అనీష్‌రాయల్, బీసీ నాయకులు బుసగాని లక్ష్మయ్య ఉన్నారు.



ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని దుశ్శాలువాతో సత్కరిస్తున్న కళాకారుడు కొత్తపల్లి మునిరత్నం

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు



3వ డివిజన్‌లో రాజీనామా చేసిన వలంటీర్లు

తిరుపతి తుడా: ఎండనక.. వాననక.. కరోనా మహమ్మారిని సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించిన వార్డు వలంటీర్లపై టీడీపీ, జనసేన మూకలు తీవ్రస్థాయిలో విమర్శలు ఎక్కుపెడుతున్నారు. రాజకీయాలను ఆపాదించడంతో మనస్తాపానికి గురైన వార్డు వలంటీర్లు రాజీనామాలకు దిగుతున్నారు. తిరుపతి నగరం 3వ డివిజన్‌లో వార్డు వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా చేశారు. ఈ డివిజన్ పరిధిలో మొత్తం 46 మంది రాజీనామా పత్రాలను వార్డు అడ్మిన్ సెక్రటరీ నారాయణకు సమర్పించారు. ఇప్పటికే పలు వార్డుల్లో నాలుగు వందల మందికిపైగా వలంటీర్లు రాజీనామా చేశారు. కష్టకాలంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వద్దకు చేర్చడంలో తాము ఎంతో శ్రమించి పని చేశామని వార్డు వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు తమకు ఆపాదించడం బాధ కలిగించిందని, అందుకే రాజీనామా చేశామని చెప్పారు. అసాంఘిక శక్తులుగా ఆరోపించడం టీడీపీ, జనసేన నాయకుల విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

ఇఫ్తార్ విందుతో సమైక్యభావం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నేతలు, మత పెద్దలు

తిరుపతి కల్చరల్: రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సోమవారం రాత్రి షాదీమహల్లో నిర్వహించిన ఇఫ్తార్ విందుతో ముస్లింలలో ఐక్యత వెల్లివిరిసింది. ముస్లిం నేతలు ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందుకు వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి హాజరయ్యారు. ముస్లింలను ఆలింగనం చేసుకుంటూ వారిపై తన ఆత్మీయతను చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముస్లిం మైనారిటీలకు ప్రాధాన్యం కల్పిస్తూ వారికి సముచిత స్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఇదే తరహాలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ 139 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ముస్లింలకు 8 శాతానికిపైగా సీట్లు కేటాయించి వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించారన్నారు. ఇచ్చిన మాట కోసం నిలబడి నమ్ముకున్న వారిని ఆదరించే మనస్తత్వం కలిగిన వారు ముస్లింలు అని కొనియాడారు. ఆధ్యాత్మిక తిరుపతి కేంద్రంలో హిందూ, ముస్లింల మత సామరస్యం వెల్లివిరుస్తోందని తెలిపారు. ముస్లింలు సైతం ఐక్యతతో జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని స్పష్టం చేశారు. దీంతో రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ రాష్ట్రంలో, తిరుపతిలోనూ విజయదుందుభి మోగించనుందని స్పష్టం చేశారు. రంజాన్ పర్వదినాన ముస్లింల ప్రార్థనల కోసం ప్రతి ఏడాది ఈద్గా మైదానంలో మౌలిక సదుపాయాలను మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేదని, అయితే ఎన్నికల కోడ్ నేపథ్యంలో కార్పొరేషన్ వసతులు చేపట్టలేని పరిస్థితి ఉందన్నారు. అయితే రంజాన్ రోజున ఈద్గాలో చేపట్టే ప్రార్థనల కోసం అవసరమైన సదుపాయాలను భూమన కుటుంబం అందిస్తుందని మీడియాతో వెల్లడించారు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే.బాబు, ఎస్.ఖాదర్‌బాషా, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, జిల్లా అధ్యక్షుడు సిరాజ్‌బాషా, ఇమామ్ సాహెబ్, ఇమ్రాన్, చోటా సాహెబ్, గఫూర్, రఫీ హిందుస్థానీ, రఫీ, సలీం బాషా, అల్లాబక్ష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సమైక్యత కోసం అన్నమయ్య కీర్తనలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్వీయూ విశ్రాంత ఆచార్యుడు సర్వోత్తమరావు

తిరుపతి కల్చరల్: ఆనాడు ప్రజల్లో అడుగంటిన భక్తి భావాన్ని చైతన్య పరిచి ఆధ్యాత్మిక సమైక్యత సాధించేందుకు శ్రీవేంకటేశ్వర స్వామివారిని కేంద్రంగా చేసుకుని అన్నమయ్య సంకీర్తనలు రచించారని ఎస్వీయూ విశ్రాంత అధ్యాపకుడు ఆచార్య సర్వోత్తమరావు తెలిపారు. ఈనెల 5వ తేదీన ప్రారంభమైన అన్నమయ్య 521వ వర్ధంతి కార్యక్రమాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. చివరి రోజైన సోమవారం నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య సర్వోత్తమరావు అన్నమయ్య ప్రభోదము అనే అంశంపై ఉపన్యసించారు. హైదరాబాద్ శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య భూమయ్య అన్నమయ్య–ఆధ్యాత్మికత అనే అంశంపై ప్రసంగించారు. తిరుపతికి చెందిన జీడీ నాయుడు అన్నమయ్య–అలమేలు మంగ శతకం అనే అంశంపై ఉపన్యసించారు. సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన రఘునాథ్ బృందం, విశాలాక్షి బృందం ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీగోవిందరాజస్వామికి ఆస్థానం

అన్నమయ్య వర్ధంతి కార్యక్రమాల చివరి రోజు సోమవారం అన్నమాచార్య కళామందిరంలో శ్రీగోవిందరాజ స్వామివారి ఆస్థానం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ల విభీషణశర్మ మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వర స్వామికి పరమభక్తుడైన అన్నమయ్య వెలిసిన అన్నమాచార్య కళామందిరానికి శ్రీగోవిందరాజస్వామి ఉత్సవర్లు వేంచేయడం సంప్రదాయంగా వస్తోందన్నారు. ఉదయం 7 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజ స్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుంచి ఊరేగింపుగా నాలుగు కాళ్ల మండపం, తీర్థకట్టవీధి మీదుగా అన్నమాచార్య కళామందిరానికి తీసుకొచ్చారు. ఆస్థానం అనంతరం తిరిగి ఉదయం 10 గంటలకు ఉత్సవమూర్తులను శ్రీగోవిందరాజస్వామివారి ఆలయానికి వేంచేపు చేశారు. ఆలయ డెప్యూటీ ఈవో శాంతి పాల్గొన్నారు.

ఎన్నికల సిత్రాలు



సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి 24 డివిజన్ ఇందిరా నగర్‌లో వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డికి మద్దతుగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆ పార్టీ నాయకురాలు జంబులమ్మ వినూత్నంగా ప్రచారం చేపట్టారు. పైఅంతస్తుల్లో నివశిస్తున్న వారికి వినిపించేలా హ్యాండ్‌మైక్‌తో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి అంటూ ప్రచారం చేశారు. చేతిమైక్‌లో నినాదాలు చేస్తూ పార్టీ ప్రచారానికి వచ్చిన వారిని కూడా ఉత్సాహపరిచారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

సర్వభూపాల వాహనంపై రామయ్య



కల్పవృక్ష వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తున్న శ్రీకోదండరామస్వామి

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం రాత్రి 7 గంటలకు సర్వభూపాల వాహనాన్ని అధిరోహించి శ్రీకోదండరామస్వామి విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. దీనికి ముందు ఉదయం 7 గంటలకు స్వామివారి కల్పవృక్ష వాహన సేవ వేడుకగా నిర్వహించారు. శ్రీకోదండరామస్వామి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు ఆలయంలోని కల్యాణ మండపంలో శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామ స్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టార్ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చెక్‌బౌన్స్ కేసులో నిందితుడికి ఏడాది జైలు

తిరుపతి లీగల్: చెక్‌బౌన్స్ కేసులో తిరుపతి అయోధ్య టవర్స్‌కు చెందిన ఏ.జయరామిరెడ్డికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ తిరుపతి మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సత్యకాంతారావు సోమవారం తీర్పు చెప్పారు. ఫిర్యాది పాకాల కమ్మవీధికి చెందిన ఎన్.గోవర్ధన్‌బాబు తెలిపిన కేసులోని వివరాలిలా ఉన్నాయి. జయరామిరెడ్డి తన అవసరాల కోసం 2012 జూన్ నెలలో ఐదు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అదే ఏడాది జూలై 22వ తేదీ రూ.5 లక్షలు విలువ చేసే చెక్కును ఆయన గోవర్ధన్‌బాబుకు ఇచ్చాడు. ఆ చెక్కు బౌన్స్ కావడంతో గోవర్ధన్‌బాబు కోర్టులో కేసు దాఖలు చేశాడు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జయరామిరెడ్డికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అలాగే చెక్కు సొమ్ము రూ.5 లక్షలు చెల్లించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

క్లుప్తంగా

జననేతకు జేజేలు పలుకుతున్న పల్లె ప్రజలు



పుల్లయ్యగారిపల్లిలో మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: జననేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు జేజేలు పలుకుతున్నారు యువ నాయకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధే తన అజెండాగా పనిచేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించుకుని అభివృద్ధికి దోహదపడతామని ముక్తకంఠంతో చెబుతున్నారు. మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం మండలంలోని కొటాల పంచాయతీ పరిధిలోని పుల్లయ్యగారిపల్లిలో సర్పంచ్ గంగులమ్మ మునికృష్ణ ఆధ్వర్యంలో చెవిరెడ్డి మంజుల పర్యటించారు. గ్రామం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి మంజులకు మహిళలు కర్పూర హారతులు పట్టి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడపకు వెళ్లి ప్రజలఇను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను తెలియజేశారు. చెప్పిన మాటను చెప్పినట్టు చేసి చూపించే జగనన్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డి, ఉప సర్పంచ్ గిరినాయుడు, డివిజన్ అధ్యక్షుడు భోస్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ రాజయ్య, నాయకులు బుల్లినాయుడు, రాఘవులునాయుడు, శ్రీధర్, విరుపాక్షి ప్రసాద్‌రెడ్డి, మేడసాని ప్రవీణ్, మానిష్, మధు రెడ్డి, ప్రవీణ్, మదన్, అమ్ములు, మేడసాని బేబి తదితరులు పాల్గొన్నారు.



మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి మంజుల

ఎండల్లో జాగ్రత్తలు తీసుకోండి



ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న కమిషనర్ అదితి సింగ్, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి

తిరుపతి తుడా: రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. ఎండ తీవ్రత పెరుగుతుండడంతో పారిశుధ్య కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్‌రెడ్డి లతో కలిసి కమిషనర్ అదితి సింగ్ పారిశుధ్య కార్మికులకు ఓఆర్ఎస్ డ్రింక్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య కార్మికుల విధుల్లోనూ మార్పులు చేశామని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 5.30 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి మాస్టర్ పాయింట్‌లో పారిశుధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. శానిటరీ సూపర్‌వైజర్లు చెంచయ్య, సుమతి, సూపరింటెండెంట్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

సర్వభూపాల వాహనంపై రామయ్య

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం రాత్రి 7 గంటలకు సర్వభూపాల వాహనాన్ని అధిరోహించి శ్రీకోదండరామస్వామి విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. దీనికి ముందు ఉదయం 7 గంటలకు స్వామివారి కల్పవృక్ష వాహన సేవ వేడుకగా నిర్వహించారు. శ్రీకోదండరామస్వామి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు ఆలయంలోని కల్యాణ మండపంలో శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామ స్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టార్ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముస్లింల పక్షపాతి సీఎం జగన్

- తిరుపతి రూరల్ మండలంలో ఇఫ్తార్ విందు
- ముఖ్య అతిథిగా హాజరైన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



ముస్లింలకు ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల పక్షపాతి అని తుడా ఛైర్మన్ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తిరుపతి రూరల్ మండలంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సి.మల్లవరం మసీదులో ఇఫ్తార్ విందుకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలకు వినమ్రంగా నమస్కరిస్తూ.. ఆత్మీయంగా పలకరించారు. షాల్, టోపీతో ముస్లింలు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముస్లింలకు ఏ ప్రభుత్వం ఇవ్వనంత ప్రాధాన్యం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చారన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ముస్లింలకి 4 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. అంతకు మించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయంగా ఎవ్వరూ ఇవ్వనంత అవకాశాలు కల్పించారని వివరించారు. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ముస్లింలకు ఏటా రంజాన్ తోఫా అందించి సోదరభావాన్ని చాటేవారని గుర్తు చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా షాదీ మహల్ నిర్మాణానికి రూ.1.66 కోట్లు కేటాయించారని తెలిపారు. అంతే కాకుండా తిరుపతి రూరల్ మండలంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.30 లక్షలు కేటాయించారని తెలియజేశారు. ఇంతగా సహకారం అందించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని శాసనసభ్యుడిగా తప్పక చూస్తామని తెలియజేశారు. తిరుపతి రూరల్ మండలంలో మొత్తం 15 మసీదుల్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దాదాపు 12 వేల మంది ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు సర్జీత్, మస్తాన్, కరిముల్లా, రంజిత్, ఖారేశా, నియోజకవర్గ వక్ఫ్ బోర్డు సభ్యులు కరముల్లా వల్లీ, వైఎస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి, సర్పంచ్ మొక్కల భారతి, జగన్నాథం, గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షాల్‌తో తుడాచైర్మన్ మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న ముస్లిం పెద్దలు



ముస్లింలతో ఆత్మీయ పలకరింపు

పార్టీలకు అతీతంగా అభివృద్ధి



అవిలాల పంచాయతీలో సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

- మీతోనే మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి
- అవిలాలలో బ్రహ్మరథం పట్టిన మహిళలు

తిరుపతి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి మార్గదర్శకత్వంలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా చంద్రగిరి నియోజకవర్గంలో తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రతి పల్లెను అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి తెలిపారు. తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీలో సోమవారం «మీతోనే మీ మోహిత్» కార్యక్రమాన్ని ఆమె చేపట్టారు. వైఎస్ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు అవిలాల లోకనాథరెడ్డి, సర్పంచ్ సీవీ రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరించారు. ప్రతి వీధిలో మహిళలు ఆమెకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. చంద్రగిరి నియోజకవర్గంలో రూ.989 కోట్లతో అభివృద్ధి చేసి రికార్డు సృష్టించిన ఘనత చెవిరెడ్డి కుటుంబానికే దక్కుతుందని వైఎస్ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు అవిలాల లోకనాథరెడ్డి, సర్పంచ్ సీవీ రమణ కొనియాడారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ 25 ఏళ్ల వయస్సులో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి జగనన్న అవకాశం ఇచ్చారని, ఓటు ద్వారా మీరు కూడా ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రతి పల్లెలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. యథావిధిగా అభివృద్ధి పనులను కొనసాగించేందుకు మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేని చేయాలని కోరారు. మే 13వ తేదీన జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.

బాధితుడికి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శ



దొమ్మలపాటి నాగేశ్వరరావును పరామర్శిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: నారోగ్యంతో బాధపడుతున్న దొమ్మలపాటి నాగేశ్వరరావును యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మండల పరిధిలోని పనపాకం పంచాయతీ గడ్డంవారిపల్లికి చెందిన నాగేశ్వరరావు అనారోగ్యానికి గురై ఇంటి వద్దే ఉంటున్నారు. విషయం తెలుసుకున్న హర్షిత్‌రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలసి ఆయన ఇంటికి వెళ్లారు. అనంతరం ఆయన ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, అవసరమైతే మెరుగైన చికిత్సను తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ వెంకటరత్నం, నాయకులు మధుజూదన్‌రెడ్డి, పానేటి చెంగల్రాయులు తదితరులున్నారు.

వారపు సంతలో భోజన సౌకర్యం



సంత ప్రజలకు భోజనాలు వడ్డిస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు

పాకాల: ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలో నిర్వహిస్తున్న వారపు సంతలో రైతులకు, వ్యాపారులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఉచితంగా భోజన సౌకర్యం కల్పించారు. సోమవారం స్థానిక నాయకుల చేతుల మీదుగా భోజనాలను సరఫరా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు, సన్న, చిన్నకారు రైతులు, వ్యాపారులు భోజనాలకు ఇబ్బందులు పడకూడదని భోజనాలను సరఫరా చేస్తున్నారని వివరించారు. పాకాలతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జరిగే వారపు సంతల్లో భోజనాలను సరఫరా చేస్తున్నారని వివరించారు. అన్ని సమయాల్లో తమకు అండగా ఉండే ఎమ్మెల్యే కుటుంబానికి రుణపడి ఉంటామని, రాబోయే ఎన్నికల్లో వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.